మయన్మార్‌లో నరమేధంపై ఐరాస విచారణ

ప్రపంచంలోని పెను సంక్షోభాల్లో రోహింగ్యాల సమస్య ఒకటి.. ఐక్యరాజ్య సమితి (ఐరాస) మాటల్లో చెప్పాలంటే ప్రపంచంలోనే శరవేగంగా ముదిరిన శరణార్థుల సంక్షోభం ఇది. ప్రాణాలకు తెగించి సముద్రాన్ని దాటుకుంటూ కొందరు.. కొండలు, గుట్టల్లో కాలినడకన పారిపోతూ మరికొందరు... ఇలా గత ఏడాది ఆగస్టు నుంచి 7 లక్షల మంది రోహింగ్యాలు మయన్మార్‌లోని ఉత్తర రఖైన్ రాష్ట్రం నుంచి పొరుగుదేశమైన బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. రఖైన్ రాష్ట్రంలో రోహింగ్యాలపై మయన్మార్ సైన్యం సాగించిన హింసాకాండే ఇంతటి భారీ వలసలకు కారణమని ఐరాస పేర్కొంది.

న్యూయార్క్ : మయన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో మారణహోమం, ఇతర ప్రాంతాల్లో కొనసాగిన అమానుషకాండపై ఆ దేశానికి చెందిన మిలిటరీ అధికారులను విచారించాలని ఐరాస తన నివేదికలో పేర్కొంది. అంతే కాకుండా, మయన్మార్ ప్రభుత్వాధినేత ఆంగ్ సాన్ సూకీ ఈ హింసాకాండను నిలువరించడంలో విఫలమయ్యారంటూ విమర్శించింది.

వందలాది మందితో మాట్లాడి రూపొందించిన ఈ నివేదిక.. సైన్యంలోని ఆరుగురు సీనియర్ మిలిటరీ అధికారులను విచారించాలని అభిప్రాయపడింది. హత్యలు, మహిళలపై సామూహిక లైంగికదాడులు, పిల్లలపై దాడులు, గ్రామాలకు గ్రామాలను తగలబెట్టడం లాంటి చర్యలను మిలిటరీ ఎట్టి పరిస్థితుల్లోనూ నిలువరించలేకపోయిందని తన నివేదిక పేర్కొంది.

ఐరాస నివేదికలోని అంశాలు

మయన్మార్‌లో ప్రధానంగా రఖైన్ రాష్ట్రంలో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనపై గత ఏడాది మార్చిలో ఐరాస నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. రఖైన్ రాష్ట్రంలో రోహింగ్యాలపై మయన్మార్ మిలిటరీ పెద్ద ఎత్తున దాడులకు పాల్పడింది. దీంతో సుమారు 7 లక్షల మంది రోహింగ్యాలు మయన్మార్‌ను వదిలి బంగ్లాదేశ్‌కు పారిపోయారు. మయన్మార్ సైనికులు రోహింగ్యాలపై ఒక పద్ధతి ప్రకారం హింసాకాండకు పాల్పడ్డారని, అంతర్జాతీయ చట్టాల ప్రకారం అవి అత్యంత తీవ్రమైన నేరాలని ఐరాస తన నివేదికలో పేర్కొంది. అనేక మంది సైనికాధికారులతో పాటు కమాండర్ ఇన్ చీఫ్ మిన్ ఆంగ్ హ్లయింగ్, ఆయన డిప్యూటీలదే దీనికి ప్రధాన బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐరాస పేర్కొన్నది. ఆంగ్ సాన్ సూకీ కూడా ప్రభుత్వ అధినేతగా తన అధికారాన్ని సక్రమంగా ఉపయోగించక పోవడంతో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని ఐరాస తన నివేదికలో పేర్కొంది. మిలిటరీ జరిపిన నేరాలపై వచ్చే నెల 18న సమగ్ర నివేదికను విడుదల చేయనున్నట్టు వెల్లడించింది.

అఫ్ఘాన్ వైమానిక దాడులతో సంబంధం లేదు : రష్యా

మాస్కో : అఫ్ఘనిస్థాన్‌లో జరిగిన వైమానిక దాడులతో తమకు సంబంధంలేదని రష్యా పేర్కొంది. అఫ్ఘాన్ సైనికాధికారులు చేసిన ఆరోపణలను ఖండించింది. అఫ్ఘాన్ సరిహద్దులోని తజికిస్తాన్‌లో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాదారుల మధ్య చెలరేగిన అల్లర్లు హింసాత్మకంగా మారాయి. వీటిని నియంత్రించడంలో తజిక్ బలగాలు విఫలమయ్యాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అనంతరం తాఖర్ ప్రావిన్స్‌లోని దుర్ఘాద్ జిల్లాలో తజిక్ సరిహద్దు బలగాలకు, తాలిబన్లకు మధ్య అల్లర్లు జరిగాయి.

సర్జరీతో టైప్-2 డయాబెటీస్ నివారణ

ఇన్సులిన్, మందులు తీసుకుంటున్న రోగులకు ఉపశమనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టైప్-2 డయాబెటీస్, స్థూలకాయం నివారణకు అత్యాధునిక చికిత్సా విధానం అందు బాటులోకి రానుంది. 'లియల్ ఇంటర్ పొజిషన్' అనే సర్జరీ ఈ రెండింటికి చెక్ పెడుతుందని డాక్టర్లు చెబుతున్నారు. ఇందులో భాగంగా హైద్రాబాద్ విరించి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సర్జరీ వల్ల కలిగే ప్రయోజనాలపై రెండ్రోజుల వర్క్‌షాపు ఏర్పాటు చేశారు. మెటబాలిక్, డయాబెటిక్ సర్జరీపై ఈ వర్క్‌షాప్ కేంద్రీకరించింది. బ్రెజిల్ దేశానికి చెందిన డాక్టర్ రియోడి పౌలా, విరించి హాస్పిటల్స్‌కు చెందిన డాక్టర్ సురేంద్ర ఉగాకే ఆధ్వర్యంలో వర్క్‌షాప్‌ను చేపట్టారు.

సర్జరీ ప్రయోజనాలపై డాక్టర్ రియోడిపౌలా, డాక్టర్ సురేంద్ర ఉగాలా, డాక్టర్ అమర్ వి, డాక్టర్ అభిషేక్ కటక్ వార్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ దీపక్ తంపి, డాక్టర్ ఆయుష్ కౌగాలే విలేకరులతో మాట్లాడారు. ఇది అత్యంత అరుదైన చికిత్సా విధానమని, ఇప్పటికే మందులు, ఇన్సులిన్ తీసుకుంటున్న టైప్ 2 డయాబెటీస్ రోగులకు ఎలాంటి దుష్ఫలితాలు కలగకుండా ఈ సర్జరీ పనిచేస్తుందన్నారు.

సిరియా పునర్‌నిర్మాణానికి సహకరిస్తాం : ఇరాన్

డమాస్కస్ : సిరియా పునర్‌నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఇరాన్ పేర్కొంది. ఇరాన్ రక్షణ మంత్రి అమిర్ హతామీ సోమవారం సిరియాలో పర్యటించారు. సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అస్సద్‌తో సుదీర్ఘ చర్చలు జరిపారు. అనంతరం మీడియా సమావేశంలో హతామీ మాట్లాడారు. సిరియాలో ఏడేండ్ల నుంచి నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా 5లక్షల మంది మృతి చెందారని, లక్షలాది మంది ప్రాణ భయంతో ఇతర ప్రాంతాలకు వలసవెళ్లారని అన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో వెనుకబడిన సిరియాను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. నిరాశ్రయులైన వారి కోసం గృహాలను తిరిగి నిర్మించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. సిరియన్లను ఆదుకునేందుకు ముందుకొచ్చి ఇరాన్ ప్రభుత్వానికి అస్సద్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

మరిన్ని కులాలను ఎంబీసీ జాబితాలో చేర్చాలి

- తెలంగాణ ఎంబీసీ సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్
- 31న సంక్షేమ భవనం ముందు ధర్నా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎంబీసీ జాబితాలో మరిన్ని కులాలను చేర్చాలని ఎంబీసీ సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 16 ద్వారా ఆశాస్త్రీయంగా ఎంబీసీ జాబితాలో 35 కులాలను కలపడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ఎంబీసీ జాబితాలో మరిన్ని కులాలను చేర్చాలని కోరుతూ ఈ నెల 31న సంక్షేమ సంఘం భవనం ముందు ధర్నా నిర్వహించాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అత్యంత వెనుకబడ్డ కులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, ఉపాధ్యక్షులు జి నరేష్, రజకవృత్తి దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, కార్యదర్శి చెన్నారం మల్లేశం తదితర వృత్తి సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశయ్య మాట్లాడుతూ బీసీఏబీసీడీల్లోని సంచార జాతులను ఎంబీసీ జాబితాలో కలపాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 2న జరిగే ప్రగతి నివేదన సభలో ఎంబీసీల గురించి ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కమిషన్ చేత ఎంబీసీలను గుర్తించాల్సిన ప్రక్రియను పక్కనబెట్టి బీసీ సంక్షేమ శాఖ ద్వారా ఆశాస్త్రీయంగా ఎంబీసీ జాబితాను ప్రకటించారని విమర్శించారు. దీన్ని నిరసిస్తూ ఇప్పటికే పలుమార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు అందజేసినా ఎలాంటి స్పందన రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాగరాజు మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయకముందే ప్రభుత్వం ముందస్తు ఎన్నికలకు వెళ్లడం సమంజసం కాదన్నారు. రాజకీయంగా వెనుకబడ్డ అత్యంత వెనుకబడ్డ కులాల వారికి సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రగతి నివేదన సభలో ఎంబీసీలపై ప్రభుత్వ వైఖరేంటో స్పష్టం చేయాలన్నారు. మల్లేష్ మాట్లాడుతూ ఎంబీసీల పోరాటాన్ని ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని విమర్శించారు. నాయి బ్రాహ్మణులు, రజకుల సంక్షేమానికి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఎస్సీ నియోజకవర్గాలపై అగ్రవర్ణాలదే పెత్తనం

వారిని కాదని టికెట్ ఇస్తే అంతే సంగతి

- ఇది కాంగ్రెస్ రాజకీయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై పార్టీ సీనియర్ల పద్ధతి మారితేనే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న చర్చ జరుగుతున్నది. ఆ నియోజకవర్గాలను కొంత మంది అగ్రవర్ణాల నేతలు తమ సంస్థానాలుగా భావిస్తున్నట్టు తెలిసింది. అక్కడ తాము చెప్పిందే నడుస్తుందన్న ధీమా వ్యక్తమవుతున్నది. ఆ నియోజకవర్గాల్లో చీమ చిటుక్కుమన్నా తమకు తెలియాలన్నట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. తమ సొంత (జనరల్) నియోజకవర్గంతోపాటు వాటిని సంస్థానాల మాదిరిగా తమ ఆధిపత్యం లో ఉంచుకుంటున్నారని విమర్శలూ ఉన్నాయి. పార్టీ పదవులు కావాలన్నా...పార్టీ కార్యక్రమాలు చేయాలన్నా...ఎన్నికల్లో పోటీ చేయాలన్నా...వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవుల్లో ఏదీ ఇవ్వాలన్నా...నియోజకవర్గం ఇన్‌చార్జి ఉన్నప్పటికీ పక్క నియోజకవర్గానికి చెందిన ఆధిపత్య సామాజిక తరగతుల వారి పెత్తనమే కొనసాగుతుందని అంటున్నారు. దీనికి నకిరేకల్ నియోజకవర్గం ప్రత్యక్ష నిదర్శనంగా చెబుతున్నారు. దీనిపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పిందే జరుగుతుందన్న ప్రచారం ఉన్నది. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలు 31 ఉన్నాయి. వీటిపై ఏఐసీసీ ప్రత్యేకదృష్టిసారించింది. పంజాబ్ రాష్ట్రంలో అమలు చేసిన ఫార్ములాను ఎస్సీ నియోజకవర్గాల్లో అమలు చేస్తున్నది. కానీ ఇక్కడ ప్రత్యేకమైన పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఒక్కొక్క నియోజకవర్గానికి ఒకరి ఆధిపత్యం కొనసాగుతున్నది. అచ్చంపేట్ నియోజకవర్గం పై ఎస్ జైపాల్‌రెడ్డి, ఆలంపూర్‌పై డికె అరుణ, చెవేళ్లపై సబితా ఇంద్రారెడ్డి, తుంగతుర్తిపై రాంరెడ్డి దామోదరరెడ్డి, దేవరకొండపై కె జానారెడ్డి, వర్ధన్నపేట్‌పై దొంతిమాధవరెడ్డి, చొప్పదండి, ధర్మపురి నియోజకవర్గాలపై మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బెల్లంపల్లి, చెన్నూర్ నియోజకవర్గాలపై మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్‌రావు, కంటోన్మెంట్‌పై మాజీ ఎంపీ సర్వే సత్యనారాయణ, స్టేషన్‌ఘన్‌పూర్‌పై పొన్నాల లక్ష్మయ్య పెత్తనం కొనసాగుతుందని స్థానిక నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇవికాకుండా మరికొన్ని నియోజకవర్గాలకు బలమైన ఎస్సీ సామాజిక తరగతికి చెందిన నేతలు ఉండటంతో అక్కడ కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి ఉన్నది.

ఆందోల్‌కు దామోదర రాజనర్సింహ, జహీరాబాద్‌కు ఎమ్మెల్యే జె గీతారెడ్డి, మధిర నియోజకవర్గానికి మల్లు భట్టి విక్రమార్క, వికారాబాద్‌కు ప్రసాద్‌కుమార్ వంటి బలమైన నేతలు ఉన్నారు. ఇవన్నీ మినహాయిస్తే మిగతా నియోజకవర్గాల్లో ఆధిపత్య సామాజికతరగతుల వారి పెత్తనమే కొనసాగుతుందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. తన ముఖ్యఅనుచరుడైన చిరుమర్తి లింగయ్యకు టికెట్ ఇప్పించుకున్నానని గతంలో కోమటిరెడ్డివెంకట్‌రెడ్డి కూడా బహిరంగంగానే చెప్పుకున్నారు.

ఇలా ఎవరో ఒక నేత సహకారం లేకుండా ఆ సీటు గెలువడం సాధ్యం కాదన్న ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు ముందు ఆ నియోజవర్గాలకు తాము ప్రాతినిధ్యం వహించడంతో అక్కడ పలుకుబడి ఉంది కాబట్టి తాము చెప్పిన వారికి టికెట్ ఇస్తేనే పార్టీనేతలు గెలుస్తారని కొంత మంది నేతలు బాహాటంగానే చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లా చెవేళ్ల ఎస్సీ నియోజకవర్గంలో సబితా ఇంద్రారెడ్డి చెప్పిన వారికే టికెట్ వస్తుందని, లేకపోతే అంతే సంగతి అని పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

పార్టీ కార్యక్రమాలతోపాటు ఎన్నికల సందర్భంగా ప్రచారం కోసం పార్టీ నుంచి వచ్చే నిధుల ఖర్చు పెట్టడంలోనూ అగ్రవర్ణాల నేతలదే పెత్తనం ఉందని చెబుతున్నారు. తమ మాట వినకపోయినా ఆటువంటి నేతలకు స్థాన చలనం తప్పదని హెచ్చరించిన సందర్భాలు ఉన్నాయని దళిత నేతలువాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులల్లో సమూలమార్పులు తీసుకొచ్చేందుకు ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ అంతరంగికుడు కొప్పుల రాజు కొంతమేరకు ప్రయత్నం చేశారు. లీడర్‌షిప్ డెవలంప్‌మెంట్ మిషన్ ఆఫ్ ఎస్సీ నియోజకవర్గాలు (ఎల్‌డీఎంఆర్‌సీ) పేరుతో ఎస్సీ, ఎస్టీ నాయకులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నియోజకవర్గం, మండలం, బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే టికెట్లు ఇస్తామన్న సంకేతాలు ఇచ్చారు. కానీ కథ మళ్లీ మొదటికొచ్చిదంటూ ఆవేదన చెందుతున్నారు. ఏఐసీసీ నేత కొప్పుల రాజు ఈ పరిస్థితుల్లో మార్పు తెచ్చేనా? వేచి చూడాల్సిందే...

ఓటమి భయంతోనే ముందస్తు

- రేవంత్ విమర్శ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ముందస్తు ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ ప్రధాని మోడీ ముందు మోకరిల్లుతున్నారని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్యే ఎ. రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముందస్తు, సార్వత్రిక ఎన్నికలు అంటూ వేర్వేరుగా ఎన్నికలు వస్తే అభివృద్ధి కుంటుపడుతుందని అభిప్రాయపడ్డారు. ఎక్కడ పోటీ చేసినా కేసీఆర్, కేటీఆర్ గెలవలేరనే ముందస్తుకు వెళ్తున్నారని ఆరోపించారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అని చెప్పిన బీజేపీ, తెలంగాణను ఎందుకు మినహాయిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.

సోమవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. తెలంగాణ భవన్‌లో ఒక్కో ఎమ్మెల్యేకు రూ. కోటి ఇచ్చారని విమర్శించారు. పొత్తులపై పీసీసీ చీఫ్ ఉత్తమ్ స్పష్టత ఇస్తారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఐదేండ్ల కోసం ఎన్నుకుంటే, ముందే ఎన్నికలకు ఎందుకు పోతున్నారని ప్రశ్నించారు. 133 ఏండ్లకు కాంగ్రెస్ ఎన్నికలంటే భయం అనడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షంగా ప్రజల పట్ల బాధ్యత ఉందని, కాబట్టే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని అన్నారు.

విభజన హామీలకోసం ఏనాడూ కేసీఆర్ , కేంద్ర మంత్రులను కలవలేదని గుర్తు చేశారు. కేసీఆర్ సర్వేలో ఆయన, ఆయన కొడుకు ఎక్కడా గెలుస్తారని రాలేదని, అందుకే ముందస్తు జపం చేస్తున్నారని విమర్శించారు. 1989లో ఎన్టీఆర్, 2004లో చంద్రబాబు ముందస్తు ఎన్నికల్లో ఎలా దెబ్బతిన్నారో అందరికి తెలుసని వ్యాఖ్యానించారు.

GAYATRI SUGARS LIMITED
రిజిస్టర్డు & కార్పొరేట్ ఆఫీస్: బి-2, 2వ అంతస్తు, 6-3-1090, టి.ఎస్.ఆర్.టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
Tel: 040-23414823/24/25/26 Fax: 040-2341 4827
E mail: compliance.gayatrisugars@gayatri.co.in
CIN: L15421TG1995PLC020720

ప్రకటన

[illegible]

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
For Gayatri Sugars Limited
కంపెనీ సెక్రటరీ & కంప్లైన్స్ ఆఫీసర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 27.08.2018

ఆంధ్రా బ్యాంక్
రామచంద్రాపురం శాఖ, సంగారెడ్డి జిల్లా-502032.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

[illegible]

తేది: 27.08.2018

GOWRA LEASING & FINANCE LIMITED
CIN: L65910TG1993PLC015349

[illegible]

For GOWRA LEASING & FINANCE LIMITED,
సం/-
(గౌర శ్రీనివాస్)
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00286986)
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 25.08.2018

GAYATRI BIOORGANICS LIMITED
రిజిస్టర్డు & కార్పొరేట్ ఆఫీస్: బి-3, 3వ అంతస్తు, 6-3-1090, టి.ఎస్.ఆర్.టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500 082
Telangana, India. E-mail: gayatribioorganics@gmail.com;
CIN: L24110TG1991PLC013512

ప్రకటన

[illegible]

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
For GAYATRI BIOORGANICS LIMITED
సం/-
పూర్తికాలపు డైరెక్టరు
DIN. 03536579
ప్రదేశం: హైదరాబాద్
తేది: 27.08.2018